www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 27 నవంబర్ 2024



ఉచిత మెగా డిఎస్‌సిని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కడప నగరంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా డిఎస్‌సి కోచింగ్ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం కడప నగరం పాత రిమ్స్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ భవనంలో ఉచిత మెగా డిఎస్‌సి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16,000 పైచిలుకు డిఎస్‌సి పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. శిక్షణ శిబిరాన్ని 120 మంది విద్యార్థులతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే 2 బ్యాచులుగా నిర్వహిస్తున్నారని చెప్పారు. శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థికి స్టైఫండ్ గా రూ.1500 పోటీ పరీక్షల పుస్తకాలు కొనుగోలు చేయడానికి రూ.1000 ఉపకార వేతనంగా ఇవ్వాలన్న ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉందని తెలిపారు.

కర్షక, కార్మికులకు అన్యాయం చేస్తే పతనమే


ఐక్యతను చాటుతున్న నాయకులు

ఆల్ ట్రేడ్ యూనియన్స్, రైతు సంఘాల నేతల హెచ్చరిక - కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ, నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

కార్మికులు, ఉద్యోగులు, కర్షకులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తే పతనం తప్పదని ఆల్ ట్రేడ్ యూనియన్స్, రైతు సంఘాల నేతలు హెచ్చరించారు. కేంద్ర కార్మిక సంఘాలు, 500 రైతు సంఘాలు సంయుక్తంగా ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా కార్మిక, రైతు సంఘాలు మంగళవారం కడప కలెక్టరేట్ నుంచి ఒకటో గాంధీ విగ్రహం, మద్రాస్ రోడ్డు,పాత శ్రీరాములు విగ్రహం, ఏడు రోడ్ల వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం ఏడు రోడ్ల కూడలి వద్ద కార్మిక సంఘాల నాయకులు తమ ఐక్యతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు (సిపిఐ, సిపిఎం)భాస్కర్, దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మీదేవి ప్రసంగించారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర పెట్టుబడిపై 50శాతం అదనంగా నిర్ణయించి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా జాతీయ కనీస వేతనాన్ని రూ.26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, 60 ఏళ్లు పనిచేసి రిటైర్డ్ అయిన వారికి రూ.10 వేలు కనీస పెన్షన్ చెల్లించాలని పేర్కొన్నారు. ఆటో, హమాలీ, ట్రాన్స్ పోర్ట్, భవన నిర్మాణ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే చట్టాలను అమలు చేయాలని తెలిపారు. స్కీం వర్కర్లయిన అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, నేషనల్ హెల్త్ మిషన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. గ్రాట్యుటీ, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ తక్షణం నిలుపుదల చేయాలని కోరారు. ప్రజలపై విద్యుత్ భారాలు పెంచే 2023 విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని, అత్యవసర మందులపై జిఎస్‌టి ఎత్తివేయాలని చెప్పారు. ధరలు తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్‌ను జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్రెంటిస్ పథకం రద్దు చేసి సుప్రీంకోర్టు తీర్పు మేరకు అమలు చేయాలని కోరారు. ఆదానీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు అన్నిటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం నిలుపుదల చేయాలని తెలిపారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు రెగ్యులర్ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని పేర్కొన్నారు. మూసివేసిన చక్కెర, పాల పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు వాలంటీర్లు అందరిని కొనసాగించి, పదివేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు రవి, ఆనందరావు, కిరణ్, సిఐటియు నగర కార్యదర్శి వెంకట శివ, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుహాసిని, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జి. వేణుగోపాల్,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.సి.బాదుల్లా, నగర కార్యదర్శి మద్దిలేటి, జిల్లా ఉపాధ్యక్షులు మంజుల, చాంద్ బాషా జిల్లా కార్యదర్శి శ్రీరాములు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు శాంతమ్మ, మధ్యాహ్న భోజన కార్మికురాలు కామాక్షమ్మ, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు తారక రామారావు, నరసింహ, రవి పాల్గొన్నారు.

కార్మిక, కర్షక ఆందోళనలకు ఎల్ఐసి యూనియన్ సంఘీభావం

కర్షకులకు 150 శాతం కనీస మద్దతు ధర, కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం, రూ. 10వేల కనీస పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు విరమించాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం డివిజనల్ కార్యాలయం ఎదుట 'కార్మిక, కర్షక దేశవ్యాప్త నిరసన దినానికి మద్దతుగా' యూనియన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగులు సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ హామీ మేరకు ఏడాది పైగా ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన రైతు ఉద్యమం విరమించుకున్నారని, ఇప్పటికీ 150 శాతం మేర చట్టబద్ధమైన కనీస మద్దతు ధర చెల్లించేలా ప్రభుత్వ చర్యలు చేపట్టట్లేదన్నారు. బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డిఐ ఆలోచన విరమించాలన్నారు. ఎల్ఐసి లోను, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానానికి నిర్ణయం తీసుకున్నాయని, కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. బీమా రంగంలో పెన్షన్ అప్డేషన్ చేయాలన్నారు. రైతు, కార్మిక సంఘాలతో చర్చించి వారి సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎల్ ఐ సి యూనియన్ నేతలు అక్బర్, సుకీర్, వారిజాతమ్మ, రాజు, అయ్యవారు రెడ్డి, పర్వీన్, వసుప్రద, కుమార్, లీలాలక్ష్మి, పద్మజాలత, చిన్నయ్య, సాదక్ పాల్గొన్నారు.


నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ట్రేడ్ యూనియన్, రైతు సంఘం నాయకులు

రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలి

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి - కడప

రాజ్యాంగ స్ఫూర్తిని రాజ్యాంగ భావనను ప్రతి ఒక్క పౌరుడూ కొనసాగించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సభా భవన్ హాలులో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హాజరై ముందుగా కలెక్టరేట్ ప్రాంగణంలోని భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా సభాభవన్‌లో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ 2015 ముందు ప్రతి సంవత్సరం నవంబర్ 26 న జాతీయ న్యాయ దినోత్సవం నిర్వహించుకునేవారమని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్రం పిలుపునిచ్చిందన్నారు. బ్రిటిష్ పాలనలో ఆనాటి ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని మన దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగ రచన సభ్యులు భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఇందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించారని అన్నారు. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు దేశంలో ఎన్నో వైవిధ్యతలు వచ్చినప్పటికీ సుస్థిర రాజ్యాన్ని కొనసాగించడంలో మన దేశ రాజ్యాంగం ప్రముఖ పాత్ర పోషించింది అన్నారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా ఎదిగిందని రాబోవు కాలంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని తెలిపారు. రాజ్యాంగాన్ని రూపొందించడానికి మొత్తం రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు పట్టిందన్నారు. 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించుకున్న రాజ్యాంగం 1950 నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ హక్కులు ప్రసాదించిందని, అందరూ సమానంగా జీవించే హక్కు ఇచ్చిందని అన్నారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రవేశిక లోని న్యాయ చట్టాల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ విశ్వేశ్వర్ నాయుడు, కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి రాజ్యలక్ష్మి,కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, కలెక్టరేట్లోని అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ శ్రీధర్

పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - కడప

జీవశాస్త్ర ఉపాధ్యాయులు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని డిడిటి స్టార్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ వైశాలి సూచించారు. మంగళవారం ప్రభుత్వ పురుషుల కళాశాలలో జంతు శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో డిబిటి స్టార్ ప్రోగ్రాంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదాన్ని పెంచటం పట్ల ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో చిన్న వయస్సులోనే ఆధునిక పరిశోధనల పట్ల అవగాహన కల్పించి మంచి శాస్త్రవేత్తలను తయారు చేయవచ్చని చెప్పారు. బయాలజికల్ స్కూల్ టీచర్స్‌కు శాస్త్రీయ దృక్పథాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. డాక్టర్ కల్పన మాట్లాడుతూ ఆధునిక జన్యు మార్పిడి పద్ధతులను, బయోటెక్నాలజీ ప్రాధాన్యత, ఆధునిక జీవన శైలిలో పరిశోధనల ప్రాముఖ్యతను వివరించారు. జంతుశాస్త్ర విభాగధిపతి డాక్టర్ పి. రవి శేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కాకుండా నిత్య పరిశోధకులుగా కూడా ఉంటే సమాజ శ్రేయస్సును సాధించ వచ్చని తెలియజేశారు. ఎపి బయోలాజికల్ సైన్స్ ఫోరమ్ రాష్ట్ర సెక్రటరీ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వివిధ పరిశోధక అంశాల వైపు మళ్లించడానికి తోడ్పడుతున్నాయని చెప్పారు. కార్యక్రమం నిర్వహణకు అనుమతి నిచ్చిన డిఇఒ మీనాక్షికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ సురేష్ ఆకు నిర్మాణం, బీజం నిర్మాణాలను, డాక్టర్ వై. సావిత్రి రక్త గ్రూప్‌ల నిర్ధారణ, రక్త కణాల సంఖ్య లెక్కించే విధానాలను చేసి చూపించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, డాక్టర్ రామచంద్ర, నాగేంద్ర, మహేష్, అపర్ణ, కడప జిల్లాలోని వివిధ మండలంలో పని చేస్తున్న100 మంది బయాలజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విష జ్వరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజలు విష జ్వరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ పేర్కొన్నారు. మంగళవారం పెండ్లిమర్రి మండలం నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరిధిలోని చౌటపల్లి గ్రామంలో జిల్లా మలేరియా అధికారి ఆదేశాలు ప్రకారం డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి పర్యవేక్షించారు. అల్ఫా సైఫర్ నోత్రిన్‌తో 180 ఇండ్లలో స్ప్రే చేయించారు. జ్వరాలు ఉన్న వారిని పరామర్శించి చికిత్స అందించారు. జ్వరాలు రాకుండా తొట్టిలు, బాణలు, కూలర్స్, టైర్స్, రోళ్ల ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలని చెప్పారు. దోమ కాటు నుంచి రక్షణ కోసం దోమ తెరలు వాడాలని సూచించారు. సాయంత్రం పూట వేపాకుతో పొగ వేసుకోవాలని తెలిపారు. నీళ్ళు నిలువ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయించారు. హెల్త్ అసిస్టెంట్స్, ఎఎన్ఎం, ఆశావర్కర్లను రెండు టీమ్స్ ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేయించారు. జ్వరలక్షణాలు ఉన్న వారికి బ్లడ్ స్మియర్స్ తీయించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ మురళి, శంకర్ రెడ్డి ఎంపిహెచ్ఇఒ రవీంద్రనాథ్ ఎంపిహెచ్‌సిఎస్ సరోజినీ, సిహెచ్ఒ, హెల్త్ అసిస్టెంట్ సుబ్బరామయ్య, ఆశాలు శకుంతల, శాంతమ్మ, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణకు కృషి

ప్రజాశక్తి-అట్లూరు

బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలని ఎంపిడిఒ భాస్కర్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో 'కిషోరి వికాసం' పై గ్రామ స్థాయి శిక్షకులకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల్లో వచ్చే మార్పులు, ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాలను శిక్షకులు శిక్షణలో తెలుసుకుని గ్రామస్థాయిలో చైతన్యపరచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 ఖాదర్‌బాషా, ఎఇ హసీనా పర్వేజ్, వైద్యాధికారి హమీదా బేగం, ఇన్‌ఛార్జి హౌసింగ్ ఎఇ అశోక్ రెడ్డి, ఇఒపిఆర్‌డి శివప్రసాద్, సిహెచ్ఒ మురళీకృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయమ్మ ,అంగన్వాడీ టీచర్లు , ఆశా కార్యకర్తలు, డ్వాక్రా యానిమేటర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **గోపవరం :** బాల్య వివాహాలను నివారించాలని ఎంపిడిఒ రామనాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఒ శ్రీదేవి, మండల విద్యాశాఖ అధికారి ఎస్.చెన్నయ్య, ఎపిఎం ప్రకాష్ రావు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గౌస్‌బాషా, నోడల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చెన్నూరు :** ఎంపిడిఒ కార్యాలయంలో కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా కౌమార వయస్సు కలిగిన పిల్లల పరిస్థితులు, వారి అభివృద్ధి కోసం ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నుంచి అడ్వకేట్ మనోహర్, ఎంపిపి చీర్ల సురేష్, ఎంపిడిఒ కిరణ్ మోహన్‌రావు, పురుషోత్తమ రాజు, ఇఒపిఆర్‌డి సురేష్‌బాబు, ఎపిఎం వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు గుర్రమ్మ, నాగ రత్నమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా, యానిమేటర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** బాలబాలికలలో బాల్యం నుంచి యుక్త వయసు వరకు వివిధ దశలవారీగా వచ్చే మార్పులు, సమస్యలపై అన్ని శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించి వారిని చైతన్య పరచడమే 'కిషోరి వికాసం' లక్ష్యమని ఎంపిడిఒ కులాయిబాబు పేర్కొన్నారు. స్త్రీ శక్తి సభ భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగేశ్వరరావు వైద్యాధికారి రాఘవేంద్ర పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

భూ సేకరణ పనులు పూర్తిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జాతీయ రహదారుల అభివృద్ధి పనుల్లో భాగంగా జిల్లాలో చేపడుతున్న భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాల క్లియరెన్స్ ప్రక్రియలను ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్ణీత సమయం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులకు సంబంధించి భూసేకరణ తదితర అంశాలపై మంగళవారం కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జెసి అదితి సింగ్, ఎన్‌హెచ్ఎఐ అధికారులతో కలిసి తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగా బెంగుళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి 1094 హెక్టార్ల భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి, భూములు కోల్పోయిన వారికి పరిహారం కూడా ఇస్తోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంతరాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబంధిత అంశాలను అధిగమించామన్నారు. ప్రభుత్వ నిర్ణీత సమయంలోగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనులు, భూసేకరణ పనులకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన అవార్డు వివరాల గురించి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కార్యక్రమంలో కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, ఎన్‌హెచ్ఎఐ ఎస్‌డిసి వెంకటపతి, పీడీ అశోక్ కుమార్, డిప్యూటీ మేనేజర్లు వేణుగోపాల్, సుదర్శన్ కుమార్, ఆర్అండ్‌బి నేషనల్ హైవే ఇఇ విజయ్ భాస్కర్ రెడ్డి, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.


ఆర్‌టిపిపి వద్ద భారీగా మోహరించిన పోలీసులు

ఆర్‌టిపిపిలో ఉద్రిక్తత

ప్రజాశక్తి-ఎర్రగుంట

మండల పరిధిలోని ఆర్‌టిపిపిలో మంగళవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎలాంటి గొడవలు జరగకుండా జమ్మలమడుగు డిఎస్‌పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నలుగురు సిఐలు, 80 మంది సిఐ, పోలీసులు భారీగా మోహరించారు. వివరాలు.. కొంత కాలం నుంచి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జె.సి. దివాకర్‌రెడ్డి గ్రూపుల మధ్య చెరువులోని ఫ్లయాష్ విషయమై వాగ్వాదం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా జెసి గ్రూపునకు చెందిన వారిని ఫ్లయాస్ తరలించకుండా వాహనాలను ఆదీ గ్రూపునకు చెందిన వారు అడ్డుకున్నారు. ఈ విషయమై వారిద్దరి మధ్య చర్చలు జరిగి విఫలమైంది. ఈ క్రమంలో జెసి గ్రూపునకు చెందిన వారు వస్తారనే సమాచారం అందుకున్న పోలీసులు ఆర్‌టిపిపి వద్దకు భారీగా చేరుకున్నారు. వారు రాకపోవడంతో ఎలాంటి గొడవలు చోటు చేసుకోలేదు.

మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం


ప్రజాశక్తి- కడప అర్బన్

కార్తీకమాసం సందర్భంగా సందర్భంగా పాత రిమ్స్‌లోని ఆల్ షిఫా మానసిక వికలాంగుల పునరవాస కేంద్రంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కువైట్‌లో ఉన్న ధనమ్మ హోటల్, మనోజ్ పచ్చళ్ళు, స్వీట్ షాప్ ఆర్థిక సహకారంతో అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ - కువైట్ వారి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జూటురు విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆల్ షిఫా మానసిక వికలాంగుల పునరవాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. కార్యక్రమంలో అల్-షిఫా మానసిక వికలాంగుల పునరవాస కేంద్రం చైర్మన్ అల్-షిఫా మహమ్మద్ రఫీ, శిరీష, మల్లీశ్వరి పాల్గొన్నారు.

చదరంగంలో చిన్నారి ప్రతిభ

ప్రజాశక్తి - కడప

కడప నగరంలోని విజ్డం పాఠశాలలో మూడవ తరగతి అమీనా అంతర్జాతీయ ఫిడే రాపిడ్ రేటింగ్ సాధించింది. అమీనా రేటింగ్ (1407) ను ఫిడే సంస్థ రేటింగ్ లిస్టులో ప్రకటించింది. చెన్నై నగరంలోని రాయపేటలో నిర్వహించిన రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ లీడర్ ఫీడర్ రాపిడ్ రేటింగ్ టోర్నమెంటులో రేటెడ్ క్రీడాకారుడు మీద అమీనా విజయం సాధించి ఈ రేటింగ్ ను దక్కించుకున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీస్ దర్బారి తెలిపారు. అమీనా రేటింగ్ సాధించడం పట్ల జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి మరియు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారికి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.


అమీనా

ఫసల్ బీమాతో రైతులకు ప్రయోజనం

- మండల వ్యవసాయ అధికారి సురేష్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

రబీలో పంట వేసిన ప్రతి ఒక్కరూ పిఎం ఫసల్ బీమా సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చెమ్ముమిపేటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫసల్ బీమా కింద బ్యాంకు రుణం తీసుకోవచ్చని పేర్కొన్నారు. రుణం తీసుకొని వారు బీమా కొరకు కామన్ సర్వీస్ సెంటర్లు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శనగ పంటకు ఎకరాకు రూ.480, మినుము పంటకు రూ.285, పెసర పంటకు రూ.270, నువ్వులు రూ.180, వేరుశనగకు రూ.480, జొన్న రూ.315, పొద్దు తిరుగుడు రూ.300 డిసెంబర్ 15 లోపు బీమా కట్టాలని చెప్పారు. వరి పంట రూ.630 డిసెంబర్ 31 లోపు బీమా కట్టవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఇఒలు మెహరాజ్, పావని, రైతులు పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** మండలంలోని బుగ్గలపల్లి, ఆర్‌టిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి కె.ఈశ్వరెడ్డి రబీ 2024- 25 సంవత్సరానికి గాను పంటల బీమా ప్రీమియం ఇకమీదట రైతులే చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రతి రైతూ పంటల బీమా చేయాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేయించు కోవాలన్నారు.అవకాశం డిసెంబర్ 15 వరకు మాత్రమే ఉంటుందని తెలియజేశారు కార్యక్రమంలో విహెచ్ఎలు శిల్ప, రేఖ, రైతులు పాల్గొన్నారు. **గోపవరం :** వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం తిప్పనపల్లి రైతు సేవా కేంద్రలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు మాట్లాడుతూ గ్రామాల చెరువులలో, బోరుబావులలో సాగు నీరు సమృద్ధిగా ఉండడంతో రబీ పంటల సాగు పెరుగుతుందన్నారు. ప్రస్తుతం వరి, మినుము, మామిడి వంటి పంటలకు తెగుళ్ల ఆశిస్తాయని, నివారణకు రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.చంద్ర మోహన్ రెడ్డి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు కోడూరు సందీప్ కుమార్, గంప వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లీలావతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య నారాయణరావుకు అభినందనలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణపై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, విచారణలో కడిగిన ముత్యంలా బయటికి వచ్చిన ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నామని సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.రఘురామ నాయుడు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం సంఘం కార్యాల యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనందరి గొంతు నొక్కే కార్యక్రమంలో భాగంగా అక్రమ కేసులు బనాయించి వేధించిన విషయం విదితమే అన్నారు. పోరాడడం తప్ప రాజకీయ నాయకుల ఆధీనంలో ఉండడం, భజన చేయడం తెలియని నాయకుడు కె.ఆర్.సూర్యనారాయణ చట్టానికి, ధర్మానికి లోబడి ఉద్యోగ, ఉపాధ్యాయులను చైతన్య పరిచారని చెప్పారు. గత ప్రభుత్వం సూర్యనారాయణపై అధర్మంగా పెట్టిన అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయట పడినారని తెలియజేసేందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కడప నగర అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, నాగరాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, కోశాధికారి చంద్రశేఖర్, జిల్లా, కడప నగర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


కేక్ కటింగ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు


రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యకరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వల్లూరు : ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉంటారని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చిన్న లేపాకలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ సిబ్బందికి, రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఎమ్మెల్యే హాజరై రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తప్పక ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని చెప్పారు. వ్యవసాయ పద్ధతులను ఎలా చేసుకోవాలో తెలియజేశారు. ఘనజీవనామృతం ,ద్రవ జీవామృతం ఎలా చేయాలో చెప్పారు. వాటి ప్రయోజనాలను తెలియజేశారు 20 సెంట్లు ఎటిఎం మోడల్‌ను తయారు చేసే పద్ధతిని కూడా క్షేత్రస్థాయిలో చేసి చూపించారు. దీనివల్ల రైతులకు నిరంతరం ఆదాయం ఉంటుందన్నారు. ఈ పద్ధతి ద్వారా పండిన ఆహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యం కలు గుతుందన్నారు. కార్యక్రమంలో కమలాపురం ఎడిఎ నరసింహారెడ్డి, ప్రకృతి వ్యవసాయ డిపిఎం ప్రవీణ్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి, మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ , వ్యవసాయ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ సాహిత్య సదస్సుకు డివిఎన్ నాయుడు ఎంపిక

ప్రజాశక్తి - చాపాడు



సామాన్య ప్రజలకు శాస్త్రీయ విజ్ఞానాన్ని దగ్గరకు చేర్చే ఉద్దేశంతో భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఈనెల 30 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు అస్సాం రాష్ట్రం గౌహతి ఐఐటీలో ప్రతి ష్టాత్మకంగా నిర్వహించే ఇండియా ఇంట రేషనల్ సైన్స్ ఫెస్టివల్-2024 కు జిల్లా సైన్స్ సమన్వయకర్త, సైన్సు ఉపా ధ్యాయుడు డివిఎన్ నాయుడు ఎంపికయ్యారు. ఆ మేరకు ఆయన జాతీయ సైన్స్ సాహిత్య సదస్సులో పాల్గొననున్నారు. దేశవ్యాప్తంగా సైన్స్ అధ్యా పకులు, సైన్స్ రచయితలను ఈ కార్యక్రమానికి ఎంపిక చేశారు. ఇందులో మన రాష్ట్రం తరపున విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల నుంచి ఇరవరికి స్థానం కల్పించారు. వైఎస్ఆర్ జిల్లా నుంచి డివిఎన్ నాయుడు ఒక్కరే ఎంపిక కావడం విశేషం. ప్రపంచంలో మేటి శాస్త్రవేత్తలు, నోబెల్ బహుమతి గ్రహీ తలు, భారత ప్రధాని పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో విజ్ఞాన శాస్త్ర బోధనలో వస్తున్న నూతన పోకడలు, శాస్త్రీయ నైపుణ్యాలపై జరిగే చర్చా గోష్టిలో పాల్గొనే అవకాశం డివిఎన్ నాయుడుకు దక్కింది. సరదాగా సైన్స్ నేర్చుకోవడం, విద్యార్థుల్లో సైన్స్ పట్ల శ్రద్ధను పెంపొందించడం వంటి అంశాలపై చర్చ జరుగుతుంది. ఈ సమావేశంలో చర్చిస్తారు. డివిఎన్ నాయుడు పాఠ్యపుస్తక రచయిత, రాష్ట్రస్థాయి సైన్స్ రిసోర్స్ పర్సన్, సైన్స్ రచయితగానూ పలు అంశాలపై బోధనలు చేసి, యూట్యూబ్ ఛానల్ ద్వారా విద్యార్థులకు పలు సైన్స్ అంశాలను బోధిస్తున్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్, నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్, జాతీయ విద్యా పరిశోధన మండలిలో విజ్ఞాన శాస్త్ర బోధనపై పలు పత్రాలు సమర్పించి ప్రశంసలు అందుకుంటున్నారు. సైన్స్ బోధనలో ఎదురవుతున్న పలు క్లిష్టమైన అంశాలను సులువైన ప్రయోగాల ద్వారా విద్యార్థులకు ఎలా బోధించాలో అంశంపై ఈ సదస్సులో ముఖ్యంగా చర్చించనున్నట్లు డివిఎన్ తెలిపారు.

వెలుగులోకి కుడ్య శిల్పాలు

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు)

వల్లూరు మండలంలోని పుష్పగిరి పుణ్యక్షేత్రంలోని శివాలయ గ్రామానికి చెందిన శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ గాలి గోపురం మీద విదేశీ (బ్రిటిష్ వారు) వస్త్రధారణ వ్యక్తుల కుడ్య శిల్పాలను గుర్తించి వెలుగులోకి తెచ్చినట్లు రచయిత, చరిత్ర పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను నూతనంగా రచించబోయే మైదుకూరు పర్యాటకం అనే పుస్తక ప్రాథమిక నిశిత పరిశోధనలో భాగంగా విదేశీ వస్త్రధారణ వ్యక్తుల కుడ్య శిల్పాలు అబ్బురపరిచేలా ఉన్నాయని తెలిపారు. కాశీ విశ్వేశ్వర దేవాలయం 16వ శతాబ్దానికి చెందినదన్నారు. పుష్పగిరి ఆలయాల అభివృద్ధికి వైద్యంబులు, ఇక్ష్వాకులు, రాష్ట్ర కూటులు, చోళులు, పాండ్యులు, విజయనగర రాజులు తోడ్పడ్డారని వివ రించారు. ప్రధాన గాలి గోపురం ముందుభాగంలో మొదటి అంతస్తులోని పై భాగంలో బ్రిటిష్ వస్త్రధారణతో మోస్తున్నట్లున్న ప్రస్ఫుటంగా కాన వస్తోందని చరిత్ర పరిశోధకుడు తెలిపారు. ఛాయచిత్రాలను రచయిత, దేవాలయ పరిశోధకులు ఐఎల్ఎన్ చంద్రశేఖర్‌రావు, ప్రముఖ స్థపతి, వాస్తు శిల్ప వాచస్పతి శివనాగిరెడ్డికి పంపగా.. అప్పటి కడప కలెక్టర్ థామస్ మన్రో ఆదేశాల మేరకు శిథిలావస్థలో ఉన్న శ్రీకాశీ విశ్వేశ్వర దేవాలయ గాలిగోపురాన్ని కట్టించినట్లు వారు స్పష్టం చేశారని బొమ్మిశెట్టి వివరించారు. ఈ విధమైన విదేశీ వస్త్రధారణ వ్యక్తుల కుడ్య చిత్రాలు మన పక్క రాష్ట్రమైన తమిళనాడు తంజావూరులోని బృహదీశ్వరాలయ గాలి గోపురం మీద ఉన్నట్లు తెలిపారు.



ఓరియంటల్ హైస్కూల్ హెచ్ఎంపై డివైఎఫ్ఐ డిఇఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థులతో తమ సొంత పనులు చేయించుకుంటున్న ఓరియంటల్ హెచ్‌ఎంపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ డిఇఒ మీనాక్షికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో గీత ఆశ్రమంలో ఓరియంటల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధీర్‌కుమార్ విద్యార్థులతో తమ సొంత పనులు చేయించుకుంటున్నారన్నారు. భోజన పాత్రలు మోపిస్తున్నారని తెలిపారు. వెంటనే న్యాయ విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

కొండారెడ్డి రాజ్యాంగం నడుస్తోంది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరులో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి కుమారుడు కొండారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని వైపిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాదరెడ్డి ఆరోపించారు. వైసిపి నాయకుడు పోరెడ్డి నరసింహారెడ్డి ఇంట్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబే ద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు తాను అధికారపార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో సహృద్భావ వాతావరణం, శాంతిపూరిత వాతా వరణ ఉండేదని తెలిపారు. పోలీసులు పూర్తి స్వేచ్ఛతో విధులు నిర్వహిం చార న్నారు. కార్యక్రమంలో దాడికి గురయిన పగిడాల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

104 ఉద్యోగులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రభుత్వం 104 వాహనాలను లైఫ్ సపోర్టింగ్ సిస్టమ్ టెక్నాలజీతో కొత్త వాటిని అందించింది కానీ.. 24 గంటలు పని చేస్తోన్న ఉద్యోగులకు మాత్రం జీతాలు ఇవ్వడం లేదని, ప్రభుత్వమే ఆదుకోవాలని సిబ్బంది ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి వినతిపత్రాన్ని ఇచ్చారు. రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. తక్షణమే ఉద్యోగులను ఆదుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు. 104 వాహన సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్ నూర్ మహమ్మద్ అలీ, వాహన డ్రైవర్ ఆకుమల్ల ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రాన్నిస్తున్న 104 సిబ్బంది

రాజ్యాంగ పరిరక్షణ మనందరి కర్తవ్యం



కడప అర్బన్ : వైవీయూలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విసి, ఆచార్యులు

ప్రజాశక్తి - కడప/ కడప అర్బన్ : రాజ్యాంగ దినోత్సవం, జాతీయ చట్ట దినోత్సవం, న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర గృహంలో సీనియర్ సివిల్ జడ్జి, ఎస్. బాబా ఫక్రుద్దీన్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర గృహం సూపర్డెంట్ వీరయ్య, వైద్యాధికారులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జడ్జీల చేత, న్యాయవాదులచే జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి. శ్రీదేవి ప్రతిజ్ఞ చేయించారు. **బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..** అధ్యక్షులు బొగ్గుల గుర్రప్పనాయుడు నాయవాదుల సంఘం భవనంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చంద్ర మోహన్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు .మంగళవారం కడప ప్రెస్‌క్లబ్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ సంగటి మనోహర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు అమీర్ బాబు, రాజారత్నం, నారాయణ రెడ్డి, ప్రసాద్ బాబు, మల్లెం విజయభాస్కర్, శ్యామలమ్మ, మామిళ్ళబాబు, ప్రతాప్ రెడ్డి, మల్లికార్జున, రమణ, ప్రసాద్, అమీన్ పీర్, చంద్రమౌళి పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..** కడప అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బండి జకరయ్య, నాయకులు గౌస్‌పీర్ రాజ్యాగం పీఠికను చదివారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, మల్లెం విజయభాస్కర్, కదిరి ప్రసాద్ గౌడ్, మైనుద్దీన్, రఫీఖ్ ఖాన్, శీలం గంగయ్య, చిన్న కుళ్లాయప్ప, పి.డి. సంజయ్ కాంత, శ్యామలమ్మ పాల్గొన్నారు. **వైసిపి కార్యాలయంలో..** డిప్యూటీ మాజీ సిఎం అంబాద్‌బాషా, వైసిపి జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, మాజీ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్, మాజీ వేర్ హౌస్ చైర్మన్ కరిముల్లా, మహిళా నాయకురాలు టి.పి.వెంకటసుబ్బమ్మ, డిస్ట్రిక్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ వినోద్, బండి ప్రసాద్, త్యాగరాజు, జయ చంద్రారెడ్డి, దాసరి శివ, బసవరాజు,షఫీ, వేణుగోపాల్ నాయక్, బాబు, శంకరాపురం సింధు, దత్త సాయి, అర్జున్ పాల్గొన్నారు. **సోనియా నర్సింగ్ కళాశాలలో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..** జిల్లా చైర్మన్ లోకేష్, జిల్లా సలహాదారు పాస్టర్ పి.మహేష్ ఆధ్వ ర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మేరీ, గ్రా సభ్యులు కేద్రి సుధాకర్, శ్రావణ్ కుమార్, పి.రవితేజ, సుందర్ రావు, రత్నం, కళాశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **వైవీయూలో..** భారత రాజ్యాంగాన్ని ఆ మోదించిన సందర్భంగా 'సంవిధాన్ దివస్'ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విసి ఆచార్య కృష్ణారెడ్డి, విశిష్ట అతిథులు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎ.జి.దాము, మేనేజిమెంట్, ఆర్ట్స్ విభాగ డీన్లు ఆచార్య వై.సుబ్బరాయుడు, ఆచార్య గంగయ్య వైవీయూ ప్రాంగణంలోని డా. బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంవిధాన్ దివస్ ను పురస్కరించుకుని 'హ్యాపీ కాన్స్టిట్యూషన్ డే' పేరుతో సెమినార్ ను వైవీయూ పొలిటికల్ సైన్సు అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ సహ ఆచార్యులు డా. డి.రవీంద్ర సతీష్ బాబు ఆధ్వర్యం లో హ్యూమానిటీస్ బ్లాక్ లోని సురభి సమావేశ మందిరంలో నిర్వహించారు. సెమినార్‌లో ఆచార్య వై.సుబ్బ రాయుడు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. **గోపవరం :** మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుక నిర్వహి ంచారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామనాథరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పిఆర్ ఆర్‌డి హసీనా, సిడిపిఒ శ్రీదేవి, మండల విద్యాశాఖ అధికారి ఎన్.చెన్నయ్య, ఎపిఎంజి ప్రకాష్ రావు, అంగన్వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గౌస్ బాషా, పద్మావతమ్మ, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :**భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుడి కర్తవ్యం, బాధ్యత అని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా, టిడిపి నాయకులు వేర్వేరుగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, రమణ, బద్రి, వెంకటేష్, మహబూబ్ బాషా, మదార్, వేమయ్య, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, దాదాపీర్, పీర్‌బాషా, యుగంధర్, పుల్లయ్య పాల్గొన్నారు. **ముద్దనూరు** :భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించి, నడుచుకోవాలని ప్రధానోపాధ్యాయులు రాజబాబు అన్నారు. మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో రాజబాబు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాతలు బాబు రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతాయుతంగా మెలగాలని మైదుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చాపాటి రామ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడుతూ.. ఆయనను స్మరించుకోవాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. **ఖాజీపేట :** స్థానిక పిడబ్ల్యుడి బంగ్లా సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ, నూర్ బాషా, గుర్రం చిన్న రాయుడు, పుల్లూరు మహేష్, పుల్లూరు రవి, దేవ దైవం పాల్గొన్నారు. భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టిడిపి మండల సీనియర్ నాయకులు సందుల నాగ శివారెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ ఇట్టెం శ్రీరాములు యాదవ్, మైదుకూరు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తుట్టే రాము యాదవ్ పాల్గొన్నారు. రావులపల్లి సచివాలయంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు మామిళ్ల సుబ్బారెడ్డి, తుట్టే రాము యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. **కొండాపురం :** కొండాపురం జడ్పీ హైస్కూల్‌లో భారత రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మనోహర్ బాబు, నాగ సుబ్బరాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కె.జయరాజు, జి.ఓంకార్, సి.కరుణాకర్, బి.పెద్దన్న, కె.శ్రీనివాసులు, బి.కృష్ణయ్య, ఎం ప్రసాద్, ఎం పుల్లయ్య పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** దేశ ప్రజల గుండెచప్పుడు భారత రాజ్యాంగం అని శ్రీ వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ ఖాదర్‌వలి, డైరెక్టర్ జాఫర్ పేర్కొన్నారు. స్థానిక శ్రీ వివేకానంద హైస్కూల్లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. పాఠశాలలో రాజ్యాంగంపై క్విజ్ పోటీలు నిర్వహించి, విజే తలకు బహుబతులు ప్రదానం చేశారు. భారత రాజ్యాంగం ఎంతో విశిష్టత కలిగి ఉందని ఎంపిడిఒ కృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఎంపిడిఒ సభా భవనం లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయి నందున ప్రత్యేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సింహాద్రి పురం పంచాయితీ ఇఒ వెంకటరాముడు, పలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు పురస్క రించుకొని మంగళవారం వైఎస్సార్ సర్కిల్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహా నికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్ర మంలో వైసిపి నాయకులు వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్ర సాద్, నూర్‌బాషా ప్రెసిడెంట్ రసూల్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసియస్ ఇన్ ఛార్జులు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్‌లు కోడి రమణ, మల్లి కార్జున రెడ్డి, ఖాదర్ బాషా, నాయకులు నూరుల్లా, సర్వోత్తమరెడ్డి, బ్యాటరీ ప్రసాద్, సోపాల వీరా, కొమెర హరి, ఎస్‌సి నాయకులు కోళ్ల భాస్కర్, పాల్గొన్నారు.



పులివెందులలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు



కడప : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సింహాద్రిపురం : శ్రీవివేకానంద హైస్కూల్లో..

కౌమార బాలికల రక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - చాపాడు

కౌమార బాలికల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిడిఒ వీరకిషోర్ తెలిపారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో మిషన్ శక్తి పథకంలో భాగంగా కిషోరి బాలిక వికాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలకు ఆత్మరక్షణ, యోగా వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఫోక్సో చట్టం, విద్యా, ఆరోగ్యం గురించి వివరించాలన్నారు. సభ్యులు తాము అవగాహన పొంది గ్రామాల్లో వివరించాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఒ సావిత్రమ్మ, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఎంఈఓ రవిశంకర్, వంశీకృష్ణ, సూపర్వైజర్లు శుభరత్నమ్మ, రాజ్యలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు. **చక్రాయపేట :** కిషోరి వికాసం గ్రామస్థాయి శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఒ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాల యంలో మహిళా పోలీసులు, సోషల్ హెల్పర్ సహా యకులు, ఏఎన్ఎంలు, అంగనవాడీ టీచర్లు, నోడల్ టీచర్లు, అధ్యాపకులకు గ్రామ స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కౌమార బాలికలు వారికి ఎదురయ్యే సమస్యల పరిష్కార నిమిత్తం ఉన్న చట్టాలు, పథకాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన శిక్షకులు సిడిపిఒ సునీత, లీగల్ ఆఫీసర్, జిల్లా బాలల పరిరక్షణ యూనిటీ సునీత రాజు, సోషల్ వర్కర్లు ప్రసన్నలక్ష్మి, సఖి సెంటర్ మానస, ఎంఈఓ-2 వెంకట రవికుమార్, సిహెచ్ఓ వెంకట్రాంరెడ్డి, సూపర్వైజర్లు సుహాసిని, సుభద్ర పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** పులివెందుల ఎంపిడిఒ కార్యాలయ సభాభవనంలో మంగళవారం ఎంపిడిఒ అధ్యక్షతన కిశోరి వికాసంలో భాగంగా గ్రామస్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నాగార్జున ఎక్సెలెంట్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన స్వయం సంరక్షణ, ఆత్మ రక్షణ కార్యక్ర మం అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఆ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ శ్రీలత, ఎంఇఒ రామానాయుడు, ఎంపిఎం గురురాజు, ఎంపీహెచ్ఓ సతీష్ ,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎంపీడీవో కృష్ణమూర్తి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో మంగళవారం కిశోరి వికాసంపై గ్రామస్థాయి శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైంగికంగా వేధించిన వారిని ఫోక్సో యాక్ట్ కింద తీసుకునే సెక్షన్ల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీలత, వైద్యాధికారి డాక్టర్ హుస్సేన్ పీరా, కమ్యూనిటీ హెల్త్ అధికారి పుల్లయ్య, వెలుగు ఎంపిఎం మంజునాథ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి పాల్గొన్నారు. **ముద్దనూరు :** బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటిని నివారించేందుకు కృషి చేయాలని ఎంపిడిఒ ముకుందా రెడ్డి, తహశీల్దార్ వరద కిషోర్ రెడ్డి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిష్యత్ సభా భవనంలో మంగళవారం ముకుందరెడ్డి ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎమ్‌లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ ముంతాజ్ బేగం, ఎంఇఓ సుబ్బారావు, ఎపిఎం అపర్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఎఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ప్రజలతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు ప్రజలు వారి సమస్యలను ఆయనకు విన్నవిం చుకున్నారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని సూచించారు.

ఎపిజిబిని అమరావతికి తరలించడం తగదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ఎపిజిబిని అమరావతికి తరలించడం తగదని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. కడపలో ఉన్న ఎపిజిబి ప్రధాన బ్రాంచిని అమరావతికి తరలించే ప్రయత్నాలకు నిరసనగా మంగళవారం స్థానిక ఎపిజిబి ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్య దర్శి విజయకుమార్, మున్సిపల్ యూనియన్ నాయకులు సాల్మన్, చంటి, రాఘవ, ఓబయ్య, నేతమ్మ, రమాదేవి, అన్నపూర్ణ, రమేష్, సురేష్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

నేడు వేముల మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - వేముల : వేముల మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో మండలాభివృద్ధిపై సభ్యులతో చర్చించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

వరి కోతలు వాయిదా వేసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి - చాపాడు

వరికోతలు చేపట్టే రైతులు తుఫాన్‌ను దృష్టిలో ఉంచుకుని వాయిదా వేసుకోవాలని ఎఒ మ్యాగీ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చెంచుపల్లి, అన్నవరం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ రైతులతో మాట్లాడుతూ రబీలో వేసిన వేరుశనగ, మినుము, శనగ పంటలకు డిసెంబరు 15లోగా ప్రదానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ప్రీమియం చెల్లించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విఎఎలు లక్ష్మణ్, శ్రీలత, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** శనగ పంట సాగు చేసిన రైతులు అప్ర మత్తంగా ఉండాలని ముద్దనూరు వ్యవసాయ శాఖ ఎడిఎ వెంకటసుబ్బయ్య సూచించారు. వేల్పుచెర్ల, పెద్దదుద్యాల గ్రామాల్లో మంగళవారం ఎడిఎ ఆధ్వర్యంలో ఎఒ వెంకటకృష్ణారెడ్డి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వేరుశనగ పంటను పరిశీలించారు. కెవికె సేద్య విభాగపు శాస్త్రవేత్త కె.సాయి మహేశ్వరి తెగుళ్ల రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.